తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
02 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు
# ఇసుక కొరత లేదు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి..**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి..**
**ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దు..**
**పెద్దూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన..**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో,ఆగస్టు 01(జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్ లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రీప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## నేడు ఎంబీ గార్డెన్ లో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘన సన్మానం

**- అభిమానులు పార్టీ శ్రేణులు విజయవంతం చేయండి**



సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) : నేడు రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి పెద్దపల్లి లోని ఎంబీ గార్డెన్ లో మధ్యాహ్నం 4,గంటలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేయనున్నట్లు మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమానికి మంత్రి అనుచరులు, అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రెండు రోడ్డు ప్రమాదాలలో
# ఇరువురు మృతి

**- నలుగురికి గాయాలు**



సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) : మండలంలో జరిగిన రెండు వేరు వేరు రోడ్డు ప్రమాదాలలో ఇరువురు మృతి చెందగా నలుగురికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ సమీపంలో

మిగతా 7లో

## రైతులకు సకాలంలో
# ఎరువులు అందించాలి

**సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల ప్రతిపాదనలు తయారు చేయాలి**
**ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు అవసరమైతే లక్ష రూపాయల రుణాలు అందించాలి**



**సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) :** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,సుల్తానాబాద్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.సుల్తానాబాద్ మండలం చిన్న కల్వల గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,ఎంపియూపిఎస్, ప్యాక్స్ ఎరువుల గోడౌన్, నారాయణ పూర్ గ్రామంలోని ఎంపిపిఎస్,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, సుల్తానాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ

మిగతా7లో



## రాజన్న ఆలయంలోని పలు విభాగాలను
# పర్యవేక్షించిన ఈఓ

**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ముఖ్యమైన విభాగాలైన ప్రసాదముల తయారీ విభాగము, ప్రసాద విక్రయ విభాగము, ప్రోటోకాల్ విభాగములను ఆలయ కార్యనిర్వహణాధికారి రాధా బాయి శుక్రవారం పర్యవేక్షించారు. ప్రసాదములకు వినియోగిస్తున్న సరుకుల నాణ్యత, భక్తుల సమాచార కేంద్ర విభాగంలోని రిజిస్టర్ల నిర్వహణ , ప్రసాద విక్రయ విభాగంలో టికెటింగ్ సిస్టం మున్నగునవి సక్రమంగా నిర్వహణ జరగాలని ఉద్యోగులను సూచించారు.భక్తుల సమాచార కేంద్ర విభాగానికి విచ్చేయు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ప్రసాదం నాణ్యత లో ఎటువంటి సమస్య లేకుండా చూసుకోవాలని, ఉద్యోగులు అందరూ సమయ పాలన పాటించాలని సూచించారు.

## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



మంథని, (జనంసాక్షి) : మంథని నియోజకవర్గంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వర్యటించనున్నారం. ఇందులో భాగంగా ఉదయం 8-00 గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన పిఎసిఎస్ భవనాన్ని, 20 లక్షలకు నిధులతో నూతన గ్రంధాలయం భవనాన్ని, 15 లక్షలతో సిసి రోడ్లను, ప్రారంభోత్సవం, ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-00 గంటలకు ఎగ్లాస్ పూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నూతనంగా 2 కోట్ల 70 లక్షలతో నిర్మించబోతున్న బాయ్స్ హాస్టల్ భవనానికి మంత్రి చేతుల మీద శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 9-30 నిమి..లకు మంథని మున్సిపాలిటీ పరిధిలో 6 కోట్ల 70 లక్షలతో నిర్మించిన మంథని పెట్రోల్ బంక్ ఏరియా, పెద్దపల్లి రోడ్డు, గోదావరిఖని రోడ్డు నూతనంగానే నెల కొల్పబడిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభోత్సవము చేయ నున్నారు. ఉదయం 10-00 గంటలకు సింగరేణి సి ఎస్ ఆర్ కింద పదో తరగతి విద్యార్థులకు ఉపయోగపడే క్యూఆర్ కోడ్స్ మెటీరియల్స్ ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లోని

మిగతా 7లో

## ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ముస్తాబాద్ ఆగస్టు 01( జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో లచ్చులును శాలువతో ఘనంగా సన్మానించారు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, కొండయ్య, సాకలి బాబు, కస్తూరి రాజు, బాలయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు హెల్త్ కార్డు పంపిణీ



**గంభీరావుపేట ఆగస్టు 1 (జనంసాక్షి):** గంభీరావుపేట మండలం కేంద్రంలో ని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాల భవిత ప్రోగ్రాంలో భాగంగా హెల్త్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం దమ్మన్నపేట మోడల్ స్కూల్, గంభీరావుపేటలోని కేజీబీవీ మరియు నర్మల గురుకుల సాంఘిక సంక్షేమ హాస్టల్లో పిల్లలకు వైద్య చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ రమేష్ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరం




**పిట్లం,ఆగస్ట్01,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో జిల్లా అందత్వ,లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నారాయణ తెలిపారు.ఈ శిబిరంలో అప్తాలమిక్ హరికిషన్ 58మందిని పరీక్షించి,8మందిని బోధన్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు.ఒకరిని హైదరాబాద్ సరోజిని కంటి ఆసుపత్రికి,25మందికి కంటి అద్దాలు రాసిచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి బాలు,కిషన్ (డిసి),లక్ష్మి నారాయణ (డిసి),పాస్ట్ ప్రెసిడెంట్ కాశీరెడ్డి,వైద్యులు అశోక్,అర్జున్ పాల్గొన్నారు.

## బాల భవిత హెల్త్ మెడికల్ క్యాంపు



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాల భవిత హెల్త్ క్యాంపు నిర్వహించారు పోర్టల్ మెడికల్ ఆఫీసర్ గీతాంజలి, హెల్త్ సంంక్షణ గాడ్స్ విద్యార్థులకు అందించడం జరిగింది, విద్యార్థులు తడిసిన గుడ్డలు వేసుకోవద్దు , ప్రతిరోజు స్నానం చేసి పరిశుభ్రంగా ఉండాలి చేతుల పరిశుభ్రంగా కడుక్కోవాలి విద్యార్థులకు హెల్త్ పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, స్టాఫ్ నర్సులు ఏఎనఎంలు ఆశ వర్కర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల మాయ మాటలలో పడి మోసపోవద్దు

- **ఎస్బిఐ ఆధ్వర్యంలో కళాకారులతో ప్రజలకు అవగాహన సదస్సు**




ముత్తారం మార్చి 11(జనంసాక్షి)నేరాల పట్ల ప్రజలందరూ పూర్తిగా అవగాహన కలిగి ఉండి,తగు జాగ్రత్తలు తీసుకోవాలనే దేశంతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద కళాకారులు సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతు వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు కోసం అపరిచిత వ్యక్తులు ఫోన్‌లలో ఓటీపీ,ఓఎల్ఎక్స్, పేటీఎం,గూగుల్ పే,ఫోన్ పే,కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.ఇటీవలన కాలంలో మహిళలు, యువతి యువకులను పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు.సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి,డబ్బులు కాజేస్తున్నారన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని,లాటరీ తగిలిందని,లోన్లు ఇస్తామని ఇతరత్రా ఆశ చూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించరాదని కళ సరస్సు ద్వారా తెలిపారు.

# బోధన్ అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంది

- **రూ 70 లక్షల ఎంపీ నిధులు మంజూరు**



**బోధన్, ఆగస్టు 1 ( జనంసాక్షి ) :** బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని అందులో భాగంగా నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధి కోసం ఎంపీ అరవింద్ ధర్మపురి 70 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి బోధన పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, సాలూర మండల అధ్యక్షులు రవుబా గంగాధర్, ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్, రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్ లు మాట్లాడుతూ, బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు 70 లక్షల రూపాయల ఎంపీ లార్డ్స్ నిధులను మంజూరు చేయడం జరిగింది. అలాగే పఠాన్ చెరు నుండి బోధన్ గుండా అదిలాబాద్ వరకు కొత్త రైల్వే లైన్ ను అలాగే నవీపేట, ఎడపల్లి, బోధన్ ఆర్అండ్ బీ ఫ్లై ఓవర్ మంజూరు చేసినందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అట్లాగే మెడపాటి ప్రకాష్ రెడ్డి గారికి, వడ్డి మోహన్ రెడ్డి గార్లకు బోధన్ నియోజకవర్గ బిజెపి పార్టీ తరఫున మరియు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ బోధన్ నియోజకవర్గంపై ప్రత్యేకమైన అభిమానం ఉందని, ఇంకా అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని ఆయనకు బోధన్ నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. అట్లాగే ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు వచ్చే రెండవ బిల్లు కొరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన అప్‌లో ఎంటర్ చేస్తేనే రెండో బిల్లు వస్తుందని, ప్రజలు దీనిని గమనించి ఇందిరమ్మ ఇండ్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా ఉందని గమనించగలరని వారు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కానీ , అధికారులు గానీ ఈ బిల్లుల విషయంలో ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని వారు తెలిపారు . అట్లాగే బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి బోధన్ అభివృద్ధి పైన దృష్టి సారించి అభివృద్ధి లేక కుంటుపడుతున్న గ్రామాలలో డ్రైన్లు, సిసి రోడ్ నిర్మాణాల కొరకు నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, రెంజల్ మండల అధ్యక్షులు క్యాతం యోగేష్, సాలూరు మండల అధ్యక్షులు రావుబ గంగాధర్, మాజీ కౌన్సిలర్ మాసిని వినోద్ (చిన్న), నాయకులు వాసు, స్వప్నిల్, బండారి రవి, కృష్ణ, ఫణి పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

- **రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్‌కు వినతి పత్రం అందజేసిన జిల్లా డైరెక్టర్లు**



**మంథని, (జనంసాక్షి) :** మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను పెద్దపెల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంతో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపించడం జరిగిందన్నారు. ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర చైర్మన్ ను కోరమన్నారు. మా సమస్యలను విన్న రాష్ట్ర చైర్మన్ సాయి కుమార్ సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్సహిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వరలక్ష్మి హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో వరలక్ష్మి హాస్పిటల్ నిర్వాకులు బొప్పసాగర్ చిన్నప్పటినుండి కష్టపడి చదివి ఎంబీఎస్ పట్టా పొంది, మండల ప్రజలకు వైద్య సేవలో అందించాలని పట్టుదల తో పుట్టి పెరిగిన గూడెం గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఒక సంకల్పంతో ముస్తాబాద్ పట్టణంలో వరలక్ష్మి హాస్పిటల్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, చేతులమీద ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్, బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, మాజీ ఎంపిటిసి గూడెం దేవేందర్, కొమ్ము బాలయ్య, సాకలి రమేష్, పెద్ది గారి శ్రీనివాస్ , మండలంలోని వివిధ పార్టీ నాయకులు వివిధ గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు, డాక్టర్ బొప్ప సాగర్ కుటుం బ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.



# మెప్మా - మున్సిపల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**బోధన్, ఆగస్టు 1 ( జనంసాక్షి ) :** మెప్మా - మునిసిపల్ శాఖ బోధన్ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించగా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మునిసిపల్ హెల్త్ వర్కర్లకు, సానిటేషన్ వర్కర్లకు, మహిళ సంఘాల సభ్యులకు, పట్టణంలోని ప్రజలకు ఆరోగ్య శిబిరంలో వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగింది. బీపీ, షుగర్, హెచ్ఐవి, కంటి పరీక్షలు, అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యలు ఉన్నవారికి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సమత, పాన్ గల్లి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబికా, రాకాసిపేట్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విఠల్ రాజ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, డాక్టర్ మల్లయ్య, సూపెర్వైజర్




కిరణ్, టీబీ టీం సభ్యులు, హెచ్ఐవి టీం సభ్యులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆశ వర్కర్లు, మునిసిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గణేష్, సిబ్బంది, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్లు, మెప్మా సంఘాల సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## అర్హత పొందిన బిడ్డలు ఆర్థిక బిడ్లుకు ఆగస్టు ఒకటిన కలెక్టర్ సమక్షంలో డిన్నర్ ఓపెన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా పరిధిలోని ఆంగన్‌వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ సంస్థలు మరియు సంక్షేమ హాస్టళ్లకు 2025-26 సంవత్సరానికి అవసరమైన కోడి గుడ్ల సరఫరా కోసం నిర్వహించిన టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన బిడ్డర్ల ఆర్థిక బిడ్లును తేదీ శుక్రవారం,కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్, కామారెడ్డిలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా కొనుగోలు కమిటీ డిసిపి చైర్మన్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో, డిసిపి సభ్యుల సమక్షంలో, బిడ్డర్ల సమక్షంలో తెరవటం జరిగింది.ఈ సందర్భంగా కోడిగుడ్ల సరఫరాకు ఎంపికైన ఏజెన్సీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరాకు ఎంపిక చేయడం జరిగిందని. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లని



మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్, డిఎస్సిడిఓ వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్ యాదవ్, జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


### కోరుట్ల ఎమ్మెల్యే
## సంజయ్ రేపటి బహిరంగ చర్చకు రావాలి



**మల్లాపూర్ ఆగస్టు 01(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ యూరియా పంపిణీ పై అసత్య ఆరోపణలు చేస్తూ అబద్ధపు ప్రచారాలతో కోరుట్ల నియోజకవర్గం రైతాంగాన్ని అయోమయానికి గురిచేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు నిన్న పత్రిక ముఖంగా విసిరిన సవాల్ ను స్వీకరించి ఆగస్టు 2 అంటే రేపు కోరుట్ల మండలం ఐలాపూర్ రైతు వేదిక వద్దకు బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ఇట్టేడి నారాయణరెడ్డి అంతడుపులనర్సయ్య గంగాధర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సుంకెటా నారాయణరెడ్డి మరిపెల్లి మల్లయ్య నూతిపెల్లి రాజం ఎర్ర భూమయ్య రామ్ లక్ష్మణ్ బద్దం సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సూరమ్మ పండుగలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**రుద్రంగి ఆగస్టు 1 ( జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన సూరమ్మ పండుగలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహా అన్నదానాన్ని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ... తన చిన్ననాటి నుంచి సూరమ్మ పండుగలో పాల్గొనే వాడినని గుర్తు చేశారు..ఆ సూరమ్మ అమ్మ వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తోపాటు నాయకులు పాల్గొన్నారు.



### జైతాపూర్‌లో జాతీయ
## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**ఎడపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో శుక్రవారం జాతీయ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా 10 మండలాల నుంచి ఇద్దరు చొప్పున సిఆర్ పి కృషి సఖి ఆత్మ నిజామాబాదు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా జైతాపూర్ గ్రామంలో రైతు పాపారావు ప్రకృతి వ్యవసాయము క్షేత్రాలను సందర్శించారు. దీనిలో భాగంగా మహిళలకు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవామృతం ఏ విధంగా చేయాలో ప్రదర్శన చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ శిబిరం ఏడిఏ దైవ గ్లోరి, ఎడపల్లి మండల వ్యవసాయ అధికారి సిద్ది రామేశ్వర్, ఆత్మ బీటీఎం భరత్ కుమార్, రైతు పాపారావు వివిధ మండలాల నుంచి వచ్చిన కృషిసఖి మహిళలు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయం ముందు మురుగు నీరు

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 1, (జనంసాక్షి) :** ఇబ్రహీం పట్నం మండల కేంద్రం లోని వీర హనుమాన్ గుడి పరిసర ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపో వడంతో మురికి నీరు గుడి వద్దనే నిలుస్తోంది. దీంతో ఆలయానికి వెళ్లే భక్తులకు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతూ, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది పట్టించుకుని డ్రైనేజీ నీటిని తొలగించాలని కోరుతున్నారు.



### ఘనంగా యూత్ నాయకుడు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎడపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కేంద్రంకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీలకు అతీతంగా నిర్వహించారు. ఎడపల్లి బస్టాండ్ వద్ద వివిధ పార్టీల నాయకులు కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మృదు స్వభావి అయిన రవీందర్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కార్యకర్తలు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఏ పి ఎం.నరహరి



**కథలాపూర్ ఆగస్టు 1( జనంసాక్షి ) :** కథలాపూర్ మండలం లో ఏపీఎంగా విధులు నిర్వహించి బదిలీ పైన రాయికల్ మండలంకు వెళ్లడం జరిగింది.గత పది సంవత్సరాలుగా కథలాపూర్ మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహించి. బదిలీపై వెలుతు ఏపీఎం నరహరినీ ఘనంగా సన్మానించారు. నరహరి మాట్లాడుతూ ఈ సుదీర్ఘ కాలం నేను ఇక్కడ పని చేసినందుకు సంతోషంగా ఉంది మీరు అందరూ కూడా నాకు బాగా సహకరించి ఆత్మీయంగా చాలా బాగా సహకరించినదుకు మీ అందరికి పెరు పెరు నా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మల్యాల మండలం నుండి బదిలీపై కథలాపూర్ మండలానికి ఏపిఎంగా పదవి బాధ్యతలు జి సి.రాజయ్య స్వీకరించడం జరిగింది.

### బ్యాండ్ మేళాలతో తరలివ మండల కాంగ్రెస్
## అధ్యక్షుడికి గజమాలతో ఘన సన్మానం

**మంథని, (జనంసాక్షి) :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన సయ్యద్ అన్వర్‌ను మథిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా వారు బ్యాండ్ మేళాతో ఊరేగింపుగా అన్వర్ ఇంటికి తరలివచ్చి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ సెక్రటరీ మతిన్, కరీంనగర్ డిసిసి సెక్రటరీ అహ్మద్ హుస్సేన్, సత్య రెడ్డి స్వీట్ హౌస్ వెంకటేష్, సాజిద్ భాయ్, డాక్టర్ అస్మత్, మిత్ర బృందంతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




### ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా
## నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను సీజ్

**వీణవంక ఆగస్టు1(జనంసాక్షి) :** వీణవంక ప్రభుత్వ అనుమతి లేకుండా,అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను పోలీసులు,రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 349 లో గల భూమిలో అక్రమంగా నిల్వ ఉంచిన,ఇసుక డంప్‌లను శుక్రవారం రోజున రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్,పోలీసుల సమ క్షంలో సుమారు130 ట్రాక్టర్ల ఇసుక టిప్పులను సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు రెవెన్యూ,పోలీస్ అధికారులు తెలిపారు.అనంతరం మండల తహ సిల్దార్ రజితకు నిల్వ ఉన్న ఇసుక నివేదిక అందించడం జరిగింది,ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక నిలువ చేసి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని రెవెన్యూ పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## గుత్ప ఎత్తిపోతల నీటిని వెంటనే విడుదల చేయాలి

**ఆర్మూర్, ఆగస్టు 1 ( జనంసాక్షి):** అర్గుల్ రాజరామ్ (గుత్ప) ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లూరి గంగారెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.వర్షాలు సకాలంలో పడకపోవడంతో వేసిన వరి,మొక్కజొన్న, సోయాబీన్ పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రతి పంటకు నాలుగు సార్లు సాగునీరు అందించి రైతులు నష్టపోకుండా చూశామన్నారు.ఆర్మూర్ స్థానిక నీటిని విడుదల చేయాలన్నారు.

# మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

**గంభీరావుపేట ఆగస్టు 1 (జనంసాక్షి):** గంభీరావుపేట ఎంఈఓ కార్యాలయంలో మిడ్ డే మిల్స్ కార్మికుల సమస్యల పైన కంప్యూటర్ ఆపరేటర్కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ బిల్లులపైన కోడిగుడ్లు 10 నెలల బిల్లులు రావాలిఅని ,పిల్లలకు మెస్ చార్జీలు రావడం లేదు ఒక గుడ్డుకు ఆరు రూపాయల ప్రభుత్వం చెల్లిస్తే మార్కెట్లో ఏడు రూపాయల దొరుకుతుంది నిత్యవసర సరుకులు ధరలు పెరిగాయని పిల్లలకు మెస్ ఛార్జీలు పెంచకుండా రెండు కూరలు వండాలని అధికారుల ఒత్తిడి చేస్తున్నారు రెండు కూరలకు డబ్బులు రావడం లేదు ఒకటే కర్రీకి డబ్బులు వస్తున్నాయి ప్రభుత్వము పిల్లలకు మెచ్చర్జీలు పెంచాలి మెస్ ఛార్జీలు పెంచకుండా కాలయాపన జరుగుతుంది . గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిత్యవసర సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలని మిడ్ డే మిల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఘాటుగా విమర్శించారు ప్రభుత్వాలు గత సంవత్సరాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచక నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని మెనూ ప్రకారంగా చార్జీలు చెల్లించకుండా వంటలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఆగస్టు 6 7 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు వంటలు బంద్ చేసి సమ్మెకు దిగుతామని



ఈ రాష్ట్రంలో 54,200 మంది మధ్యాహ్న భోజన కార్మికుల చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నారు సకాలంలో బిల్లులు రాక ప్రభుత్వం నెలల బిల్లులు చెల్లించక కాలయాపన జరుగుతుంది . పనికి సమాన వేతనం చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాజమణి మహేశ్వరి రేఖ జ్యోతి సున్నిత లక్ష్మి గోదారి నరసవ్వ శ్రీలత లావణ్య ఉమాదేవి పాల్గొన్నారు.

## కారు-ట్రాక్టర్ ఢీ.. ఇరువురికి గాయాలు



**ముత్తారం ఆగస్టు 01(జనంసాక్షి):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామం నుంచి ఖమ్మంపెల్లి వెళ్తున్న కారు గ్రామ శివారులోని పంట పొలాల్లో పనులు ముగించుకుని గ్రామానికి వస్తున్న ట్రాక్టర్ మానేరు ఇసుక క్వారికి వెళ్లే రోడ్డు సమీపంలో గురువారం రోజు రాత్రి సమయంలో ఢీకొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కారులో వివాహం వేడుకలు ముగించుకోని కారులో వెళ్తున్న వ్యక్తి పొలం పనుల నుండి ట్రాక్టర్ తో ఇంటికి వస్తున్న వ్యక్తి ఎదురెదురుగా ఢీకున్నాయి. దీంతో ఇరువురికి గాయమైనట్లు తెలిపారు.ఇద్దరినీ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఘనంగా అన్నా బాహు సాఠె జయంతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 01 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో అన్న బాహుసాఠె 105 జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతంగల్ మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల యాదవరావు ఆధ్వర్యంలో అన్న బహు సాఠె జయంతిని పోతంగల్ బస్టాండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతికి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మాజీ అధ్యక్షుడు నేరుల వీరయ్య, జయరాం, లింగం, వెంకటి, నర్సింలు, రాజు, బాలు, హరి, నకివారి సాయిలు పాల్గొన్నారు.

## శ్రావణ మాస పూజలు



**పిట్లం,ఆగస్ట్01,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రతి రోజు ఉదయం శివాలయంలో నిత్యాభిషేకం,గోత్ర నామాలతో రామలింగేశ్వర స్వామికి అభిషేకం,అలాగే పార్వతి దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం, మంగళవారం కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.పూజల అనంతరం మంగళ,శుక్ర వారాల్లో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూరి పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ప్రభుత్వ డాక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు, వర్షాకాలం సీజన్ వ్యాధులకు దూరంగా ఉండడానికి ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించి మందుల అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రధానోపాధ్యాయులు శ్రీలత, రమ్య దేవలక్ష్మి ,దేవిక పాల్గొన్నారు.

# బాలల్లో పోషకాహార లోపం రక్తహీనత

- డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి) :** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి మాట్లాడుతూ పిల్లల్లో కొందరికి పౌష్టికాహార లోపంతో రక్తహీనత సమస్యతో ఉన్నారన్నారు. వారికి పౌష్టికాహారాన్ని, సరైన మందులను అందించడం ద్వారా శారీరకంగా మానసికంగా మెరుగుపరచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, రాష్ట్రీయ స్వాస్థ్య బాల కార్యక్రమం అనేది పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు, పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే కార్యక్రమమన్నారు. పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ముందస్తుగా గుర్తించడం ద్వారా పిల్లలందరికీ సమగ్ర సంరక్షణ ను అందించడం జరుగుతుందన్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యాలు అభివృద్ధి జాప్యాలను ముందస్తుగా గుర్తించడంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు.పిల్లల ఆరోగ్య పరీక్షలను ఇంటి వద్ద ఉచితంగా స్క్రీనింగ్ చేయడం ద్వారా ఖర్చు తగ్గి ప్రయోజనం పొందుతారన్నారు.



అవసరమైన విద్యార్థులకు వైద్య సిబ్బంది దగ్గరుండి జిల్లా హాస్పిటల్లో ఉచిత రవాణా సౌకర్యంతో మెరుగైన చికిత్సలు చేయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే) బాలలకు ఆరోగ్య భరోసా కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ సంధ్యారాణి,ఎఎన్ఎం దివ్య, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్
- ప్రతి మారుమూల గ్రామా ప్రజలకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండాలి


**మేడిపల్లి, ఆగస్టు 01 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఎల్ డివో యశ్వంత్ సాయి, డిప్యూటీ రిజినల్ హెడ్ శ్రీలత, ఆర్వో వైభవ్ సింగ్ సిసోడియా,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్, ఎంపిడివో పద్మావతిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జులై 01 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని, ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని, ఖాతాలు లేని వారికి జన్ ధన్ ఖాతాలు తెరిపించడం, ఖాతాలున్నా వినియోగంలో లేకపోతే ఈ కేవైసీ చేయించడం,పీఎంఎస్బివై,



పీఎంజేజేబివై, రూపే కార్డు ఆక్టివేషన్, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, లాంటి బ్యాంకు పథకాలు ప్రజలు చేరవేయడమని, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు ఆర్ డివో అంకుష్ ,బ్యాంకు సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి,ఎఫ్ ఎల్ సి ,మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు,వివోఏ లు ,మహిళలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## 77వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి) :**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు శుక్రవారం 77 వ సారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే తోటి వారి ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా రక్తదానం చేసిన వారికి ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గుండె సంబంధిత,కొలెస్ట్రాల్,క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని రక్తదానం చేయడానికి ఇప్పటికీ సమాజంలో కొంతమంది వెనకడుగు వేస్తున్నారని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒక



సారి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్, హైమద్,,ఉపాధ్యక్షులు పర్ష, వెంకటరమణ,టెక్నీషియన్ ప్రమోద్ ,లు పాల్గొన్నారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా " ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ " వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :** స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ సమాజ సేవ కొరకు "సిద్ధంగా ఉంటాము" అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుందని, ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ , రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ , విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు వి.యు.యం.ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు శ్రీనాథ్, మాళవిక, సరిత, లావణ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## బీసీ ఉప ముఖ్యమంత్రి ని ప్రకటించాలి

### ✧ పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముకేశ్ ఖన్నా



**జగిత్యాల బ్యూరో, ఆగస్ట్ 01(జనంసాక్షి)** జగిత్యాల లో కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముకేశ్ ఖన్నా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం లో బీసీ ఉప ముఖ్యమంత్రి ని ప్రకటించాలని,ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, లోక్ సభ లో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి లేఖ రాయడం జరిగిందని, బీసీ లకు 42శాతం రిజర్వేషన్ విషయం లో కాంగ్రెస్ పార్టీ పూర్తి నిబద్ధత తో వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని బిజెపి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 10 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ అడ్డుకొని బీసీల అభివృద్ధి కి అడ్డుపడుతున్నారని బిజెపి నాయకులు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో జత కలిసి బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో ప్రవేశపట్టే విధంగా కృషి చేయాలని ఢిల్లీలో జరగబోవు జంతర్ మంతర్ వద్ద ధర్నాలో సేవాదళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జమాల్,జాకీర్ రాజు,రమేష్,ప్రతాప్,కుమార్ లాలు,హాజీ,అమర్ తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని ఘనంగా సన్మానించిన మాచారెడ్డి గ్రామ ప్రజలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి)౹౹** ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని జిల్లా కేంద్రంలో గల వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మాచారెడ్డి గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి మాచారెడ్డి గడ్డమీద పుట్టిన ముద్దుబిడ్డ షబ్బీర్అలీ తన పుట్టిన భూమి మాచారెడ్డి గ్రామాన్ని అభివృద్ధి చేసి కామారెడ్డి జిల్లాలోని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు.మా ప్రాణం ఉన్నంతవరకు మీకు అండగా నిలుస్తామని ముక్తకంఠంతో తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లా డుతూ. తప్పకుండా మాచారెడ్డి మండలాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మీరు చూపించిన ప్రేమ అభిమానాలతో నేను జాతీయస్థాయ నాయకునిగా ఎదిగానని అన్నారు.మాచారెడ్డి గ్రామంలోని ప్రతి కుటుంబం నా కుటుంబం లాంటిదని గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా చూస్తానన్నారు. నియోజకవర్గం కూడా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.స్థానిక ఎన్నికల్లో మీరందరూ ఏకతాటిపై ఉండి కాంగ్రెస్ పార్టీకి సహకరించా లని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిన పేదల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరియు ఇందిరా గాంధీ ఆశయాలను పథకాల ద్వారా అమలు చేస్తున్నామన్నారు.గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు ఎవరు ఉండకుండా ప్రత్యేక సర్వే చేయించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేల చేస్తానని తెలిపారు. అర్హులైన కుటుంబాలన్నిటికీ రేషన్ కార్డులు అందిస్తాను అన్నారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న పరంధాములు

### ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చొప్పదండి, ఆగస్టు 1( జనంసాక్షి):** చొప్పదండి మండలంలోని బీసీ కాలనీకి చెందిన దండే పరంధాములు గురువారం సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చొప్పదండి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన దండే పరంధాములు(43) బీసీ కాలనీ లో టైలరింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొద్దికాలంగా అతిగా మద్యపానానికి అలవాటు పడి జీవితం పై విరక్తి చెంది . గురువారం ఇంట్లోని టైలర్ షాప్ లో ఇంటిపై కప్పు ఇనుప పైపులకు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన ఆధ్వర్యంలో

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ కు వినతిపత్రం

**జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి)**
కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎంబీఏ, ఎంసీఏ ప్రొఫెషనల్ కోర్సులు ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు కొత్మీర్కర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ,కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టడం ఎంతో అవసరం. దూర ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబ విద్యార్థులు అధిక ఖర్చుల కారణంగా ఈ కోర్సులు చదవలేకపోతున్నారని. ఇది ఆర్థికంగా వారికి భారీ భారంగా మారిందని. కావున ఈ కోర్సులు ఇక్కడ ప్రవేశం పెట్టడం వల్ల నేటి పోటీ ప్రపంచంలో మార్కెట్లో డిమాండ్ ఉన్న %×ు%, కార్పొరేట్ రంగాలలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.అలాగే ఉన్నత విద్యా శాఖ అధికారులు మరియు ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కూడా పట్టిం చుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకు లు ప్రధ్యుమ్న,, గోపాల్, అంజి, వంశీ, రవలి, ప్రవళిక, స్వరూప, అధ్యాపకులు కార్తీక్, కవిత, విజయ్,, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



సుల్తానాబాద్,ఆగస్టు 01(జనంసాక్షి) : లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమారుడు డాక్టర్అఖిల్ కుమార్ జన్మదినం సందర్భంగా యుపిఎస్, అయితరాజుపల్లి గ్రామం లో 60 మంది స్కూల్ పిల్లలకు మధ్యాహ్నం పూట భోజనం చేసేందుకు మీల్స్ స్టీల్ ప్లేట్లు దీకొండ భూమేష్ కుమార్ అందజేయడం జరిగింది. ఎవరైన పుట్టినరోజు లు కానీ పెళ్లిరోజులు స్కూల్ పిల్లల వద్ద జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా కో ఆర్డినేటర్ వలస నీలయ్య,క్లబ్ ప్రతినిధులు పిట్టల వెంకటేశం, ఆడెపు పాండురంగ, కన్న రమేష్,మాజీ సర్పంచ్ గుజ్జేటి దేవేంద్ర వెంకన్న,దాసరి రమణారెడ్డి, దాసరి సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## గ్రాట్యూటీ క్లయిమ్స్ త్వరగా పూర్తి చేసుకోండి

### -ఏరియా డీజీఎం (పర్సనల్) పి.అరవింద్ రావు

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 01 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది, వివిధ కారణాలతో గ్రాట్యూటీ డబ్బులు తీసుకోకుండా పెండింగ్లో ఉన్న క్లయిమ్స్ను త్వరగా పూర్తి చేసుకోవాలని ఏరియా డీజీఎం పర్సనల్ పి.అరవింద్ రావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్జీ-2 ఏరియాలో 130 మంది మాజీ ఉద్యోగులు క్వార్టర్ ఖాళీ చేయకుండా, 26 మంది ఎలాంటి సమాచారం లేకుండా గ్రాట్యూటీ డబ్బులు తీసుకోకుండా ఉన్నారని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే త్వరగా పరిష్కరించుకొని గ్రాట్యూటీ డబ్బులు తీసుకోవాలని ఆయన తెలిపారు.

## బిజెపిలోకి నల్ల మనోహర్ రెడ్డి..!

### - ఈనెల 5న పెద్దపల్లిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో చేరుతారని ప్రచారం



**సుల్తానాబాద్,ఆగస్టు 01 (జనం సాక్షి):**
నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక సేవకులుబి ఆర్ఎస్ రాష్ట్ర నేత,నల్ల మనోహర్ రెడ్డి ఎట్టకేలకు బిజెపి తీర్థం పుచ్చుకోనున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.ఈనెల 5,న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్రావు పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి ఎంబి గార్డెన్ లో జరిగే కార్యకర్తల సమ్మేళనంలో, నల్ల మనోహర్ రెడ్డి బిజెపి లో చేరుతారని తెలుస్తోంది.గత కొంతకాలంగా నల్ల మనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేశారు. ఎమ్మెల్యేగా అవకాశం కోసం ఎదురుచూసినా, నిరాశ నిస్పృహలకు లోనై బి ఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. కాగా నల్ల మనోహర్ రెడ్డి ఇప్పటికే నియోజకవర్గంలోని తన అనుచరులతో తనతో కలిసి బిజెపిలోకి రావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా నల్ల మనోహర్ రెడ్డి బిజెపిలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఘనంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ జన్మదిన వేడుకలు



**గాంధారి: ఆగస్టు01 (జనంసాక్షి):** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గాంధారి, మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీ యందు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మన స్థానిక ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు ప్లేటు, గ్లాసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తూర్పు రాజు, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు నరేష్ గౌడ్, గ్రామ పంచాయతి సెక్రటరీ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లక్ష్మణ్, లైన్ రమేష్, కామెలి బాల రాజ్, సంగని బాబా, అహ్మద్, నీల రవి, మహిళ నాయకులు శోభ, వసుంధర, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు కూడా ముఖచిత్రం నమోదు




**సదాశివనగర్ ఆగస్టు 1(జనంసాక్షి) :** సదాశివ నగర్ మండలంలోని మో దేగం పాఠశాల యందుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రభుత్వ పాఠశాలలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖచిత్రం ను ఉపాధ్యాయుల హాజరు నమోదును ప్రారంభించడం జరిగింది ప్రారంభించడం జరిగింది. కలవరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీ యుపిఎస్ మోదేగం పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. ఉపాధ్యాయులు తప్పనిసరిగా పాఠశాలకు రాగానే ఎఫ్ ఆర్ ఎస్ లో తమ యొక్క హాజరు నమోదు చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న ఉపాధ్యాయులు బాలకిషన్, సత్యనారాయణ రమేష్ పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామంలో నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు



**గంభీరావుపేట ఆగస్టు 1 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని ముచర్ల గ్రామంలో వోల్టేజ్ కారణంగా రైతుల ఇబ్బంది పడుతున్నారని, వ్యవసాయ మోటార్లులో వోల్టేజ్‌తో కాలిపోతున్నాయని, సెస్ డైరెక్టర్ నారాయణరావు ఏ ఈ దృష్టికి తీసుకురాగా శుక్రవారం రోజు నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు, దీనికిగాను రైతులు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు. ఏ ఈ లైన్మెన్. చెవుల మల్లేశం. రాఘవేందర్ రెడ్డి. శ్రీనివాస్. బాలా గౌడ్. కిషన్. శంకర్ రెడ్డి. నంద రెడ్డి రాజలింగం. అర్నీత్ రెడ్డి. శంకర్. బాలేళ్ళం. సుధాకర్ రెడ్డి. లింగ. రాజం. రైతులు పాల్గొన్నారు.

### ఏఎంసీ చైర్మన్‌ను సన్మానించిన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా పదవి బాధ్యతల చేపట్టిన వైనాల రాజు ను శుక్రవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్, భూంపల్లి రాజయ్య, కిషన్ రెడ్డి, మల్యాల మహేష్, బొజ్జ సతీష్ పాల్గొన్నారు.

# బేటీ బచావో బేటీ పడవో




**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 01 (జనంసాక్షి) :** నిజామాబాద్ డిస్టిక్ రిసోర్స్ సెంటర్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్ట్ మరియు డిచ్ పల్లి ప్రాజెక్ట్ నందుగల గవర్నమెంట్ పాఠశాలలు మాణిక్ బండార్, బోర్గం కె, చిన్నాపూర్, మాక్లూర్, మామిడిపల్లి, దుబ్బ, చంద్రశేఖర్ కాలనీలో గల గవర్నమెంట్ హై స్కూల్‌లో గల ఎనిమిదవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి బాలికలకు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి ఎస్.కె రసూల్ బి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి విచ్చేసి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం యొక్క ఉద్దేశం, ఆడపిల్లల ప్రాముఖ్యత, లింగ వివక్షత, ఆల్ టోల్ ఫ్రీ నెంబర్స్, మరియు లైఫ్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి సరైన టైంలో సరైన నిర్ణయం ఎలా తీసుకోవాలనే విషయాల పైన పిల్లలకి అవగాహన కల్పించారు. డాటా ప్రో ఎడ్యుకేషన్ స్కిల్ డెవలప్మెంట్ నుండి విచ్చేసినటువంటి శ్రీహరి, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ మహిపాల్, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, పిల్లలకి చైల్డ్ రైట్స్, స్కిల్స్ కెరీర్ గైడెన్స్, పబ్లిక్ స్పీకింగ్, కెపాసిటీ బిల్డింగ్, జెండర్ ఈ క్వాలిటీ, పోక్సో ఆక్ట్, పబ్లిక్ స్పీకింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, బై స్టాండర్డ్ ఇంటర్వెన్షన్, ఓరియంటేషన్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్ గోల్ సెట్టింగ్స్, సాఫ్ట్ స్కిల్స్,ఎఫెక్టివ్ టైం మేనేజ్మెంట్ వాటిపైన ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి సౌందర్య, శ్రీమతి జ్యోతి, సూపర్వైజర్ శ్రీ ప్రియ, వరలక్ష్మి, మమత, డాటా ప్రో డిస్టిక్ కో ఆర్డినేటర్ లహరి మరియు ఆనంద్, ఎక్సైజ్ ఎస్సై రవి, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, డిహెచ్ డబ్ల్యు టీం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, కవిత, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు పుష్ప, అకౌంటెంట్ ఆదిత్య పాల్గొన్నారు.

# సినారె పురస్కారానికి ప్రమోద్ కుమార్ ఎంపిక



**మెట్ పల్లి, ఆగస్టు 01,(జనంసాక్షి) :** మెట్ పల్లి ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యను అభ్యసించి ఇక్కడి జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులుగా సాహితీ వేత్తలుగా అనుబంధాన్ని పెంచుకొని ఇక్కడి సాహితీవేత్త ప్రస్తుతం జగిత్యాల లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తూ తెలుగు సాహిత్యంలో రచనలు చేస్తూ కన్నడ అనువాద కథలు, చతుర, విపుల, ఆంధ్రజ్యోతి ,స్రవంతి మొదలైన పత్రికలలో ప్రచురితమయ్యాయి ఆయన సాహితీ సేవకుగాను ఆగస్టు మూడవ తేదీన హైదరాబాద్‌లోని మహాకవి సినారే సాహిత్య అవార్డును సినారే కళాపీఠం వారు ప్రకటించడం పట్ల మెట్ పల్లి జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు అభినందనలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నంబి రాజేందర్ శర్మ మాట్లాడుతూ సోదరుడు ప్రమోద్ కుమార్ ఇంతింతై వటుడింతై అన్నట్లు చిన్నతనం నుండి సాహి త్యం పట్ల మక్కువను పెంచుకొని తెలుగు సాహిత్యంలో పి. హెచ్డీ చేసి డాక్టరేటరు పొంది అనన్య కీర్తిని సంపాదించారని ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణం వారిది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్,కోశాధికారి గుంటుక అశోక్,గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్,ఉపాధ్యక్షులు గుర్రాల మాధవ్,శివానంద్,సభ్యులు నవీన్ కుమార్,మనోజ్ కుమార్,సోప్పరి శ్రీనివాస్,శాస్త్రి,పసునూరి శ్రీనివాస్, నరసింహ చారి,బాస మంజుల,భూలక్ష్మి,భాగ్యలక్ష్మి. మొదలైన సాహితీవేత్తలు ప్రమోద్ కుమార్ అభినందించారు.

# బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

- **బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :** ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపురలోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్ రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయంలోగానీ మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని వార్డెన్‌కు సూచించారు. మద్యాహన్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని మద్యాహన్నం ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన భోజనం అందించాలని నరేందర్ రెడ్డి సూచించారు. సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శించడంతో సంభందిత సిబ్బంది హడావిడి చేశారు.

# ఉద్యోగులకు బదిలీలు సహజమే



**ముత్తారం ఆగస్టు 01(జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజమేనని జిల్లా ప్రోగ్రామ్ మేనే జర్ రమణయ్య అన్నారు. బదిలీపై ముత్తారం మండలం నుండి రామగిరి మండలంకి వెళ్తున్న ఐకేపీ ఏపీఎం దొమ్మటి పద్మను మండల సమాఖ్య ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడు తూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని విధి నిర్వహణలో ఏపీఎం దొమ్మటి పద్మ మండలంలో చేసిన సేవలు అమూల్యమైనవన్నారు. ముత్తారం ఏపీఎంగా పనిచేసిన 10 సంవత్సరాల కాలంలో ఏపిఎం స్థానిక మహిళకు సమర్థవంతంగా సేవాలాంధించి ఆదరణ పొందారని, విలువైన సేవలు మహిళా సంఘాలకు అందించారని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బం ది,మహిళా సంఘాలు,వీవోఏలు బదిలీపై వెళ్తున్న ఏపీఎంను ఘనంగా సన్మా నించారు. అనంతరం ఏపిఎం పద్మ మాట్లాడుతూ మండలంలో విధులు నిర్వ హించిన సంవత్సరాలలో పాటు నాకు సహకరించిన ప్రజలకు,వివిధ పార్టీ నాయకులకు తోటి ఉద్యోగులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ నేర్చు కున్న ఒడిదుడుకులతో బదిలీ పై వెళ్తున్న మండలంలో నిరంతరం మహిళలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధికారి లచ్చులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక హౌసింగ్ అధికారి భారతి మాట్లాడుతూ మండలంలో 22 గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి, ప్రభుత్వం ప్రతిష్టకంగా తీసుకున్నటువంటి ఈ పథకాన్ని మనము కూడా పట్టుదలతో పని చేయాలి ఇంద్రమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఏమి ఇబ్బందులు ఉన్నా సమస్యను పరిష్కరించాలి ప్రభుత్వం పెట్టినటువంటి గడువు లోపే పూర్తి చేయాలి, ఇసుక కొరత లేకుండా తాసిల్దార్ చొరవ తీసుకోవాలి, మండల అభివృద్ధి అధికారి గ్రామ గ్రామాన తిరిగి ఇందిరమ్మండ్లు పూర్తిగా అయ్యేవరకు పనిచేయాలి సూచించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆర్ సురేష్, ఎంపీడీవో లక్షలు, హౌసింగ్ ఏఈ మనీష్, ఎంపీ ఓ వజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. నారాయణపూర్ గ్రామంలోని హపాఠశాలల వద్ద శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి రాబోయే ఐదేళ్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.సుల్తానాబాద్ మండలంలో 526 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, 94 ఇండ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయని అన్నారు. చిన్న కల్వల గ్రామం లో మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని, లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం ప్రారంభించేందుకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల స్థలం లోకి నిర్మించుకోవాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణలో ఉండేలా చూడాలని అన్నారు.ఎరువుల గోడౌన్ లో స్టాక్ పరిశీలించిన కలెక్టర్ రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, ఎవరైనా రైతులు పాస్బుక్ తీసుకురాకుండా వస్తే వారిని తిరిగి పంపవద్దని వారు ఎక్కడ సాగు చేస్తున్నారు తెలుసుకొని కావాల్సిన ఎరువులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.సుల్తానాబాద్ ఆసుపత్రిలో ఫార్మసీ, ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డు, పిల్లల వార్డు, గర్భిణీ మహిళలకు వార్డు ను పరిశీలించారు. సుల్తానాబాద్ ఆసుపత్రిలో నెలకు 29 ప్రసవాలు జరుగుతున్నాయని తెలుసుకున్న కలెక్టర్ అవసరమైన అదనపు సిబ్బంది,స్కాన్ మిషన్ మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం సుల్తానాబాద్ తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి లో వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసిల్దార్ బషీరుద్దిన్,మండల పంచాయతీ అధికారి సమీర్ రెడ్డి, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పంచాయతీరాజ్ ఏఈ సచిన్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య , మండల వ్యవసాయ అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాల కోసం 20 కోట్లు మంజూరు : జిల్లా కలెక్టర్

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 01,(జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని కిషన్దాన్‌పేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రం భవనంను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కేకే మహేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 585 అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నాయని వివరించారు. డీఎంఎఫ్టి నిధులు 20 కోట్లతో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 170 అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలో మొత్తం 49, ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం 9 కేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అన్ని భవనాలు రానున్న ఆరు నెలల్లో అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి అంగన్వాడీ కేంద్రాన్ని కిషన్‌దాస్‌పేటలో ప్రారంభించామని వివరించారు. భవనం త్వరగా పూర్తి చేసేలా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రీ ప్రైమరి విద్య బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నూతన భవనాలు నిర్మించి, మౌలిక వసతులు కల్పిస్తుందని పేర్కొన్నారు. పిల్లలకు ఆడుతూ, పాడుతూ విద్యను అభ్యసించే అవకాశం వస్తుందని వివరించారు. అనంతరం అంగన్వాడీ పిల్లల చేత గేయాలను పాడించి వారితో ముచ్చటించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, ఈఈపిఆర్ సుదర్శన్‌రెడ్డి తహశీల్దార్ సుజాత, ఎంపిడివో సత్తయ్య పాల్గొన్నారు.

## రెండు రోడ్డు ప్రమాదాలలో ఇరువురు మృతి నలుగురికి గాయాలు



అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రెండు లారీలు ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయని అన్నారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ క్లీనర్ కొత్తగూడెం నుండి ఢిల్లీకి మిర్చి లోటుతో వెళుతుండగా సుల్తానాబాద్ సమీపంలోకి రాగానే ముందుగా నిదానంగా కరీంనగర్ నుండి పెద్దపల్లి వైపు వెళుతున్న లారీ ఢీకొంది లారీ ని క్లీనర్ మహబాటు నడుపుతుండగా డ్రైవర్ షాకిను( 36) సం నిద్రిస్తున్నాడని ముందుగా వెళ్తున్న లారీని వేగంగా ఢీకొనడంతో లారీ కొంత దూరం వెళ్లి పక్కనే ఉన్న చెట్టును ఢీకొందని లారీ క్యాబిన్ లో ఉన్న శాఖిల్ అక్కడికక్కడే మృతి మృతి చెందాడని తెలిపారు. ముందు వెళ్తున్న లారీలో ఉన్న డ్రైవర్ క్లీనర్ కు సైతం గాయాలయ్యాయి పేర్కొన్నారు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు మృతుని కుమారుడు ముబారక్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

- గర్రెపల్లి లో రెండు బైకులు డి ఒకరు మృతి మరొకరికి గాయాలు
- మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.

ఎస్సై కథనం ప్రకారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన శివ పల్లి రవీందర్ (56) సం కొత్తూరి రాజయ్య తో కలిసి గర్రెపల్లి లో కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి గర్రెపల్లికి నుండి సుల్తానాపూర్ కు వెళుతుండగా రాత్రి సమయంలో గర్రెపల్లి నుండి సుల్తాన్పూర్ వైపు వస్తున్న మరో ద్విచక్ర వాహనం అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. కొత్తూరు రాజయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు పేర్కొన్నారు. మృతుని భార్య శివ పల్లి సత్యలక్ష్మి ఇచ్చిన ఫ్యార్ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

### విధినిర్వహణలో రెస్క్యూ శిక్షణ ఎంతగానో

## ఉపయోగపడుతుంది

**-రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 01 (జనంసాక్షి) :** రెస్క్యూ శిక్షణ ద్వారా అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోగలిగే నైపుణ్యం పెంపొందించు కోని విధి నిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూలో 61 రోజుల శిక్షణను పూర్తి చేసుకొన్న 2వ బ్యాచ్ మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్ , డ్రెస్స్ కోడ్ అందించారు. ఈ కార్య క్రమనికి రెస్క్యూ జీఎం ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్స్, డ్రెస్‌కోడ్ అందజేశారు. అలాగే జాతీయ, అంతర్జాతీయ రెస్క్యూ పోటీలకు మన సింగరేణి మహిళా టీం సభ్యులు సిద్దంగా ఉండా లన్నారు. ఈ శిక్షణలో వారికి మైనింగ్ థియరీ, గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్సిస్టెన్స్ స్పెషలిజెడ్




ఎక్విప్మెంట్స్ తదితర విషయాలపైన శిక్షణ ఇవ్వ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ మూర్తి, ట్రైనర్స్ జక్కుల కిషన్ రావు, శ్రవణ్, రెస్క్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

ప్రభుత్వ హైస్కూల్ లో మంత్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయనున్నారు, అటవీ శాఖ, మునిసిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10-30నిమి..లకు మంథని మండల పరిషత్ కార్యాలయం వద్ద నమూనా ఇందిరమ్మ ఇంటిని, మంథని మునిసిపాలిటీలో త్వరలో 20 కోట్ల 50 లక్షల రూపాయలు ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించబోతున్న 410 ఇల్లులకు పైలాన్ శంకుస్థాపన గౌరవ మంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అక్కడే ఈజీఎస్ నిధుల నుండి నూతన గ్రామపంచాయతీ భవనాలకు కోటి 40 లక్షలతో మంథని మండలంలోని అడవి సోమనపల్లి, ఖానాపూర్, మల్లేపల్లి, అరెంద, గోపాల్ పూర్, ఉప్పట్ల, తోటగోపయ్యపల్లి గ్రామపంచాయతీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 11-00 గంటలకు మంథనిలోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్, పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 12-00 గంటలకు మంథని గంగాపురి వద్ద ఆర్ఆర్ గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంథని , రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ నాలుగు మండలాల లబ్ధిదారులకు మరియు అన్ని మండల 308 సీఎం రిలీఫ్ ఫండ్ (కోటి 8లక్షలు విలువ చేసే) చెక్కులు,14 కల్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులకు మంథని ఆర్ ఆర్ గార్డెన్ లో మంత్రి చేతుల మీదుగా అందజేయను న్నారు. అక్కడే ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో నిర్వహించి సెలబ్రేషన్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2-00 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షల నిధులతో నిర్మించిన కల్వచర్ల నుండి లొంక కేశారం వరకు సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం 3-00..గంటలకు కమాన్ పూర్ లోని మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద నూతన ఎన్నిక కాబడిన వ్యవసాయ కమిటీ చైర్మన్, పాలకవర్గం సన్మాన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

### పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఆన్‌లైన్ తరగతులు ఎంతో ముఖ్యం:జిల్లా కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 01,(జనంసాక్షి) :
అన్ అకాడమీ ద్వారా అందించే ఉచిత శిక్షణ విద్యార్థులు అన్ని జాతీయ స్థాయి పరీక్షల్లో రాణించేందుకు మంచి అవకాశామని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంటర్, డిగ్రీ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన అన్ అకాడమీ ఆన్‌లైన్ క్లాస్‌లను శుక్రవారం కేకే మహేందర్‌రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ, వ్యక్తిగత మార్పుసాధ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తరగతులు కొనసాగిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పాఠలు చక్కగా విని నోట్స్ రాసుకోవాలని సూచించారు. మళ్లీ సాయంకాలం వాటిని మరోసారి చదువుకోవాలని అన్నారు. పాఠల్లో ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ ఇతర పాఠ్యాంశాల్లో వచ్చే టెస్ట్ సిరిస్‌ను ప్రాక్టీసు చేయాలని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐఐటి, జేఈఈ, నీటి తదితర జాతీయ స్థాయి పరీక్షల్లో మంచి ప్రతిభ చూపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీలో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామన్నారు. ప్రతిరోజు కనీసం 2 గంటల పాటు ఆన్‌లైన్ కోచింగ్ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థి జీవితంలో 10, 11, 12వ తరగతులు 3 సంవత్సరాలు చాల కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు. ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్‌లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఎదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య, రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు.జిల్లాలో పిల్లలకు ఆన్‌లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్ పర్సన్ సాబేరా బేగం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, కళాశాల ప్రిన్సిపాల్ వీర ప్రభార్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

• జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే లక్ష్యంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు,జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి శుక్రవారం రోజున డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుంద న్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహంచాలనీ హెచ్చరించారు. వాహన దారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు. మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవిం చిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతా యన్నారు. ట్రాఫిక్ నియంత్రణపైన, మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండాకి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

### జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్, ఆగస్టు 1 (జనంసాక్షి):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలు నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున మండల కేంద్రానికి చేరుకొని ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గాన్ని మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తాండూరు సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు రామ చంద్రా రెడ్డి, నరసింహారెడ్డి,బాల్రెడ్డి,భాస్కర్ రెడ్డి,సంజీవులు,మధు,ఫారుక్, ఇమామ్,మురళి గౌడ్, శివకుమార్,గంపల వెంకన్న, సుధాకర్,పర్వత రావు, హనుమాన్లు,సాయ గౌడ్, మునిగేపల్లి సంగయ్య,శ్రీరామ్ గౌడ్,సురేందర్ గౌడ్,సిద్ధ రాములు,నారాయణరెడ్డి, షాహిద్ పాషా పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కేసు..ఇద్దరు అరెస్ట్




**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణాపై అధికారులు చురుకైన చర్యలు చేపట్టారు. జూలై 31, 2025 సాయంత్రం 4 గంటల సమయంలో మానేరు వాగులో నుండి ఇసుకను అక్రమంగా లోడ్ చేసి తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ట్రాక్టర్ డ్రైవర్ మామిండ్ల పర్శరాములు వెంకటాపూర్ గ్రామం, ట్రాక్టర్ ఓనర్ పాక రామస్వామి రామలక్ష్మణపల్లి గ్రామం అని గుర్తించగా, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్. గణేష్ తెలిపారు. ఇసుక మాఫియాపై పోలీసుల చర్యను స్థానికులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అక్రమాలను ఉపేక్షించేది పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం



**పిట్లం,ఆగస్ట్01,(జనంసాక్షి):** మండల కేంద్రంలో గల రైతు వేదిక వద్ద వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వ్యవసాయ విస్తీర్ణ అధికారిని వీణ,ఫీల్డ్ అసిస్టెంట్ సంగమేశ్,రైతుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆకు పచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. పల్లెల్లో,పట్టణాల్లో పచ్చదనం పెంచాలనే ఉద్దేశ్యంతో మొక్కలు నాటే కార్యక్రమానికి కార్యాచరణ ప్రభుత్వం రూపొందించినట్లు తెలిపారు.

## అనుమతి లేకుండా ఇసుక ,

## మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటాం



**ముస్తాబాద్ ఆగస్టు 01 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గణేష్ ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, డ్రాక్టర్ ఓనర్లపై డ్రైవర్లపై లైసెన్సు లేకుండా వాహనాలు నడపకూడదు డ్రైవింగ్ చేసుకుంటూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఎవరైనా నిబంధన అత్యంత చర్యలు తప్పవని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ట్రాక్టర్ డ్రైవర్ యజమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి, డైరెక్టర్లకు ఘన సన్మానం



**మంథని, (జనంసాక్షి) :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన ఎస్ఎస్ అన్వర్ కి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా నియమితులైన దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్ లను వారి స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, జూలపల్లి మాజీ సర్పంచ్ బొల్లపల్లి శంకర్ గౌడ్ ,ఆడెపు రమేష్ లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల శ్యామ్, బొల్లపల్లి లక్ష్మయ్య గౌడ్, అనవేన లక్ష్మీరాజ్యం, జంగపెల్లి లక్ష్మణ్, కాస రవి, దాసరి రామచెందర్, కమ్మగోని అనిల్, ఎండి అమీర్, చందు, బంగారు తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ సీడ్ గ్రామాన్ని సందర్శించిన ఏవో



**బోధన్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** సాలూర మండలంలోని ఫతేపూర్ గ్రామాన్ని శుక్రవారం సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత పరిశీలించారు. ఫతేపూర్ గ్రామాన్ని క్వాలిటీ సీడ్ గ్రామంలో ఎంపిక చేసిన సందర్భంగా ఈ మేరకు నేడు మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్వేత పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఆమె వెంట ఏఈవో, రైతులు ఉన్నారు.

## ముత్యంపేటలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మల్లాపూర్ ఆగస్టు1 (జనంసాక్షి):** మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం అంగన్వాడి పాఠశాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి సంవత్సరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈరోజు ముత్యంపేటలో తల్లిపాల వారోత్సవాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టాలని అలాగే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరో ధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలకు సంబంధించిన విశిష్ట పోషక విలువలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ లింగ రామ్మోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి నిర్మల,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి మోబిన్, ఏఎన్ఎం రమ, అంగన్వాడి టీచర్లు ఆమెటి శ్రీలత,దాసరి లక్ష్మి,సుద్దాల కృష్ణవేణి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

## అన్వర్‌ను సన్మానించిన ఏఎంసీ చైర్మన్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్‌ను శుక్రవారం కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూంపల్లి రాజయ్య, దాసరి గట్టయ్య, కిషన్ రెడ్డి, సాగి శ్రీనివాసరావు, బొజ్జ సతీష్, మతిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.